# నేడు జేఎన్టీయూ కళాశాలలో 57వ ఇంజనీర్స్ డే.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం ఇంజనీర్స్ డే నిర్వహిస్తున్నామని ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) ఛైర్మెన్,జీఎం(రెస్క్యూ) కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ ఎస్టీపీపీ డీజీఎం పైలా అప్పారావులు తెలిపారు.ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు 57 వ ఇంజనీర్స్ డే-2024 వ సందర్భంగా 164 వ బర్త్ డే భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య టెక్నికల్ సెమినార్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సెమినార్ కు చీఫ్ గెస్ట్ గా ఆర్జీ శ్రీ జీఎం నరేంద్ర సుధాకర్ రావు, గెస్ట్ ఆఫ్ హనర్ లు గా జీఎం లు డీ.లలిత్ కుమార్(ఆర్జీ వన్),కొప్పుల వెంకటేశ్వర్లు(ఏపీఏ),ఎన్.వి.రాజశేఖర్ రావు(ఎస్టీపీపీ), దేబ్దూలల్.బైద్య(ఎక్స్ ప్లోజివ్స్),జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డా.చెరుకు శ్రీధర్ రెడ్డి పాల్గొంటారు.ఈ సందర్భంగా జెఎన్టియూ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు.

# సింగరేణి ఆపరేటర్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం.



**ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు.**

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా గోలేటి మరియు ఖైరిగూడ ఓ.సి.పి లలో ఉదయం ఏడు గంటల షిఫ్ట్ లో ఏఐటీయుసి ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస్ మరియు బ్రాంచ్ సెక్రెటరీ తిరుపతి గారి ఆధ్వర్యంలో ఓసిపీ ఆవరణలో రిలే.సి ఆపరేటర్ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని ఆపరేటర్ కార్మికులకు టైం టు టైం గ్రేడ్ ప్రమోషన్స్ మరియు ప్లే డే లు,పీహెచ్డీల విషయంలో ఎన్-1 తీసి వేయాలని ఓసిపి లో పనిచేసే కార్మికులకు ఇన్సెంటివ్ తదితర సమస్యల పై అడిగి తెలుసుకుని మాట్లాడిన ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్లలో ఉన్న ఆపరేటర్ కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు.మరియు ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షులు బయ్యా మొగిలి మరియు ఏఐటీయూసీ అర్జీ శ్రీ బ్రాంచ్ సెక్రెటరీ ఎం ఆర్ సి రెడ్డి మరియు అసిస్టెంట్ సెక్రెటరీ డి.టి రావు మరియు జాయింట్ సెక్రెటరీ గండి ప్రసాద్ సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

# గనిలో ప్రతి ఒక్కరూ భద్రతతో పనిచేయాలి.



**ఏఎల్పి జి.ఎం:కొప్పుల వెంకటేశ్వర్లు**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ శ్రీ పరిధి ఆడ్రియాల ప్రాజెక్టులో మూడవ సిమ్ వద్ద 10 వ తేదీన డ్రిల్లింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురి అయిన సింగరేణి కార్మికుడు కుంట రాజేందర్ కు సకాలంలో ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ఒర్ మెన్ తేజ మరియు ఫోర్ మెన్ లక్ష్మి నారాయణ గర్లను ఏఎల్పి జి.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించడం జరిగింది. ఉత్పత్తి తో పాటు రక్షణ కూడా మన బాధ్యత అని గుర్తు చేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎల్పి జి.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వరరావు మరియు ఏఎల్పి మేనేజర్ జనార్దన్ మరియు సేఫ్టీ ఆఫీసర్ రమేష్,ఎలక్ట్రికల్ ఇంజనీర్ అన్వేష్ మరియు ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి మరియు కార్మికులు పాల్గొన్నారు.

# భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించాలి.

**ఆర్జి శ్రీ జి.ఎం:నరేంద్ర సుధాకర రావు**

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ శ్రీ ఏరియా లోని గనులకు సంబంధించి భద్రత,బొగ్గు ఉత్పత్తి మరియు బొగ్గు రవాణా పై రామగుండం అర్జీ శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు రామగిరి మండలం స్థానిక జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఓసిపి వన్ మరియు ఓసిపి టూ ఉపరితల గనుల ఉత్పతి, ఉత్పాదకత,రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాల పై చర్చించారు.ఆర్జీ శ్రీ ఏరియా వివిధ విభాగాల పని తీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు,అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలని అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించు కోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించు కోవాలని అన్నారు.అలాగే ఉపరితల గనులలో వర్షాకాలం తీసుకోవలసిన జాగ్రత్తలను తుచ తప్పక పాటించాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి 30 వరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్4.0ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి సంభంధించిన విధి విధాలను చేయవలసిన పనులపై సంబధిత అధికారులతో రామగుండం అర్జీ శ్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్. రాధాకృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు,ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జి.ఎం జి.రఘుపతి, డి.జి.ఎం ఐ ఈ డి కె.చంద్ర శేఖర్, డి.జి.ఎం ఎన్విరాన్మెంట్ పి.రాజారెడ్డి ,ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, సి హెచ్ పి డి.జి.ఎం కాశీ విశ్వేశ్వరరావు,ఏరియా సర్వే అధికారి డి.జనార్దన రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం అధికారులు రాజేంద్ర ప్రసాద్,ఉదయ్ హరిజన్, కె.వి.రామారావు,ఉదయ్ భాస్కర్,నాగరాజు,కల్యాణ్, నాగేశ్వర రావు,దూప్ సింగ్,శ్యామల, షబ్బిరుద్దీన్ తోపాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ శ్రీ పరిధిలో గల అడ్రియాలా గని ఆవరణలో వరద బాధితుల సహాయార్థం సింగరేణి ఉద్యోగుల జీతాల నుండి ఒక రోజు బేసిక్ ని కట్ చేయడాన్ని నిరసిస్తూ గని పై సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం లో కార్మికులు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు పెట్టి తమ నీరసనని వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కార్మికులు అందరు అడ్రియల జి.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు గారికి దగ్గరకి వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అడ్రియాల జీఎం గారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం దిశగా ఉన్నత అధికారులకి తెలియజేస్తాము అని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తాము ప్రకృతికి విరుద్ధంగా పని చేస్తున్నామని ప్రాణాలకి తెగించి అండర్ గ్రౌండ్ లో పని చేస్తూ దేశానికి వెలుగులు ఇస్తున్నామని ఒకసారి గనిలోకి దిగితే పైకి ప్రాణాలతో వస్తామో లేదో తెలియదని దేశానికి వెలుగులు ఇవ్వడానికి తాము చీకట్లోకి వెళ్తున్నామని కష్టమైనా ప్రతికూల వాతావరణంలో పని చేసే తమ జీతలని తమ ప్రమేయం లేకుండా కనీసం తమని అడగకుండా కట్ చేస్తా మనడం సమంజసం కాదని ఇప్పటికైనా యాజమాన్యం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.వరదల వాళ్ళ నష్టపోయిన వాళ్ళపై తమకు కూడా సానుభూతి ఉందని అన్ని గనులపై సింగరేణి సహాయ నిధి పేరిట బాక్స్ లు ఏర్పాటు చేస్తే వరద బాధితుల కి తమ వంతు సహాయం చేయడానికి ప్రతి సింగరేణి కార్మికులు సిద్ధంగా ఉన్నారని కార్మికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసరి మల్లేష్,జి.అశోక్,పూసాల శేఖర్,మహేష్, గట్టు.శ్రీనివాస్ ,రంజిత్, అనుదీప్ పాల్గొన్నారు.



# గోశాలను సందర్శించిన విద్యార్థులు..



**అగ్నిధారన్యూస్,సుల్తానాబాద్,సెప్టెంబర్-14 :** ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు స్థానిక సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గోశాలను సందర్శించారు. విద్యార్థులకు గోవుల యొక్క ప్రాముఖ్యతను అధ్యాపకురాలు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, మన హిందువుల ఆరాధ్య దైవం గోమాత అని, గోమాతను పూజిస్తే 33 కోట్ల దేవతలను పూజించినట్టేనని అన్నారు. తల్లిపాల వలె, గోవు పాలు సులభంగా జీర్ణం అవ్వడం వల్లనే గోవును గోమాత అని పిలుచుకుంటామని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో గోశాల ఉండడం అదృష్టకరమని, దీనిని అభివృద్ధి పరచుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. విద్యార్థుల వెంట తీసుకొచ్చిన అరటిపండ్లు, పచ్చి గడ్డి ఆవులకు మేతగా వేశారు.ఈ కార్యక్రమంలో ఐపీఎస్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణము పండగ జరుపుకోవాలి

**వినాయక మండపాలను సందర్శించిన మద్దెల దినేష్**

**శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి.**

**శాంతియుతంగా నిమజ్జనం నిర్వహించకోవాలి.**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్లో దాదాపు 20 కి పైగా ఉన్న వినాయక మండపాలను మద్దెల దినేష్ సందర్శిస్తూ ప్రతి మండపం దగ్గర తన వంతు సహాయ సహకార్థలు అందచేసి మండప నిర్వహకులకు కలవడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ప్రజలందరూ శాంతియుత వాతావరణం లో భక్తిశ్రద్దల తోని ఉత్సహపూరిత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఆ విఘ్నేశ్వరుడి దయవల్ల 33వ డివిజన్ లోని రామగుండం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వినాయకుని ఆశీస్సులు అందరి పై ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం సూచించే నియమనిబంధనలు పాటిస్తూ, పోలీస్ యంత్రాంగం, విద్యుత్, మున్సిపల్ సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని, గణేష్ నిమజ్జనం రోజున శాంతియుతంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు చోటునివ్వకుండ చూసుకోవాలని అసాంఘిక శక్తులను అరికట్టాలని దినేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏం. శ్రీనివాస్, వడ్లకొండ ఆకాష్, యశ్వంత్, గంగారాపు ప్రసాద్, రమేష్, రాజు, మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ





**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని ఆదర్శ పాఠశాల/కళాశాలలో గత పదకొండు సంవత్సరాలుగా తన విధులను సక్రమంగా నిర్వహిస్తూ,అందరి సమన్వయంతో విద్యాభివృద్ధికి కృషి చేసిన ప్రిన్సిపాల్ రజిని కుమారి శంషాబాద్ మండలం పాలమకుల ఆదర్శ పాఠశాల/కళాశాల కు బదిలీ కావడం జరిగింది,ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, మాట్లాడుతూ విద్యా అభివృద్ధి కి విశేషమైన కృషి చేయడం జరిగిందని,ముఖ్యంగా విద్యార్థుల చదువు పై ప్రత్యేకమైన శ్రద్ధ చూపడం జరిగిందని,విద్య పరంగా,ఇతర మౌలిక వసతులు సకల సౌకర్యాలు కల్పిస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ వంతు కృషి చేసిన ప్రిన్సిపాల్ రజిని కుమారి బదిలీ కావడం ఎంతో బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు,అనంతరం ప్రిన్సిపాల్ రజిని కుమారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు,ప్రిన్సిపాల్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు బదిలీ కావడం జరిగింది.

# చీకుర్తి లో ఘనంగా హిందీ దినోత్సవం




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్. మండల పరిధిలోని చికుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హింది దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగిందని ఎచ్ ఎం రేష్మ యశ్మిన్ తెలిపారు.కార్యక్రమంలో హింది ఉపాధ్యాయురాలు స్వరూప రాణి విద్యార్థుల చేత హింది ఆక్టివిటీ, డాన్సు లు చేయడం జరిగింది.హింది సందర్భంగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు హింది దినోత్సవం ప్రాధాన్యత వివరించడం జరిగింది.కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి,హంస, రాజేశ్వరి, నీలకంఠ స్వామి, సుధాకర్ సిబ్బంది శాంతమ్మ, జైరబి తదితరులు పాల్గొన్నారు.

